# 2 సంఖ్యలు



రవి, అతని మిత్రులు కలిసి క్రికెట్ ఆడుతున్నారు.

కింది పట్టిక చూడండి, ప్రక్కనున్న ప్రశ్నలకు జవాబులు రాయండి.

| ఆటగాడు | పరుగులు |
|---|---|
| రవి | 45 |
| నీలిమ | 24 |
| గీత | 34 |
| సలీమ్ | 20 |
| కేశవ్ | 20 |
| మహేష్ | 95 |
| మధు | 84 |
| రమ | 17 |

(అ) రవి చేసిన పరుగు లెన్ని?

(ఆ) పట్టికలో నమోదు చేయబడిన అత్యధిక పరుగులెన్ని

(ఇ) 50 కంటె ఎక్కువ పరుగులు చేసిన ఆటగాళ్లు ఎందరు?

(ఈ) 50 కంటె తక్కువ పరుగులు చేసిన వారెందరు?

(ఉ) ఎంతమంది అతి తక్కువ పరుగులు చేశారు?

(ఊ) 20 కంటె ఎక్కువ, 40 కంటె తక్కువ పరుగులు చేసిన వారెందరు?

© SCERT not to be republished

1. (అ) 6, 8, 9 లచే ఏర్పడు రెండంకెల సంఖ్యలను ఐదింటిని రాయండి.

(ఆ) వీటిలో అతి పెద్ద సంఖ్య ఏది?

(ఇ) వీటిలో అతి చిన్న సంఖ్య ఏది?

(ఈ) ఈ సంఖ్యలన్నింటిని ఆరోహణ క్రమంలో రాయండి (చిన్న సంఖ్య నుండి పెద్ద సంఖ్య వరకు).

2. ఇచ్చిన సంఖ్యకు ఎదురుగా ఇవ్వబడిన సంఖ్యలలో అతి దగ్గరి సంఖ్యకు ◯ చుట్టండి.

| | | | | |
|---|---|---|---|---|
| ఉదా: | 62 | (60) | 70 | 80 |
| (అ) | 49 | 20 | 50 | 60 |
| (ఆ) | 32 | 30 | 10 | 40 |
| (ఇ) | 89 | 80 | 90 | 60 |
| (ఈ) | 74 | 60 | 70 | 80 |



©SCERT not to be republished

3. ఉదాహరణను చూడండి.ఇచ్చిన సంఖ్యలకు విస్తరణ రూపం రాయండి.

ఉదా: 35 = 30 + 5

(అ) 25 =

(ఆ) 49 =

(ఇ) 34 =

(ఈ) 48 =

4. కింది విస్తరణ రూపాలకు సరైన సంఖ్యలు రాయండి.



ఉదా: 20 + 9 = 29

(అ) 50 + 4 =

(ఆ) 30 + 0 =

(ఇ) 20 + 6 =

(ఈ) 60 + 7 =

**ఎన్ని ఇటుకలు ఉన్నాయి?**

మయూరి వాళ్ల నాన్న ఒకరోజు వారి పెరట్లో ఎన్ని ఇటుకలు ఉన్నాయో లెక్కించమన్నాడు. ఆమె ఇటుకలను లెక్కించసాగింది. ఒకటి, రెండు, మూడు ...




మధ్యలో లెక్క తప్పింది. మళ్లీ లెక్కించడం మొదలు పెట్టింది.

నాన్న : కుప్పలుగా లెక్కపెట్టొచ్చుకదా?

మయూరి : ఎలానాన్నా ...?

నాన్న : 5 చొప్పున కుప్పలుగా తీసుకొని 5, 10, 15... అని లెక్కించు.


మయూరి : ఐతే 10 చొప్పున ఒక కుప్పగా లెక్కిస్తే...

మయూరి ఇటుకలను 10 చొప్పున ఒక కుప్పచేసి 10, 20, 30, 40, 50, 60, 70, 80, 90 అంటూ లెక్కించింది. "నాన్నా 90కి 9 ఎక్కువగా ఉన్నాయి. మొత్తం 99 ఇటుకలు ఉన్నాయి. ఇంకొక ఇటుకను చివరి వరుసలో చేర్చితే అవి కూడా 10 అవుతాయి" అని అంది.

అపుడు మయూరి వద్ద ఎన్ని ఇటుకలుంటాయి?

ఆమె వద్ద "వంద" ఇటుకలుంటాయి.

## మూండంకెల సంఖ్యలు




99కి 1 కలిపితే 100 అవుతుంది.

100లో ఎన్ని పదులు ఉంటాయి?

100 = 10 పదులు

100 లో ఎన్ని ఒకట్లు ఉంటాయి?

100 = 100 ఒకట్లు

రెండంకెల సంఖ్యలలో అతి పెద్ద సంఖ్య 99

3 అంకెలతో ఏర్పడే మొదటి సంఖ్య 100. అంటే 3 అంకెల సంఖ్యలలో అతి చిన్న సంఖ్య 100.

100 కు 1 కలిపితే ఎంత?

100 కు 10 కలిపితే ఎంత?

100 కు 100 కలిపితే ఎంత?



తర్వాత విషయాన్ని తెలిసుకొనేముందు పై ప్రశ్నల గురించి ఆలోచించండి..

© SCERT not to be republished

**100 తర్వాత సంఖ్యలు :**


1. బొమ్మలను చూడండి. ఖాళీలను పూరించండి.














| | | | | |
|---|---|---|---|---|
| 1 వంద | | 1 ఒకటి | 100 + 1 | 101 |
| 1 వంద | | 2 ఒకట్లు | 100 + 2 | 102 |
| 1 వంద | | 3 ఒకట్లు | 100 + 3 | |
| 1 వంద | | 4 ఒకట్లు | | 104 |
| 1 వంద | | | 100 + 5 | 105 |
| 1 వంద | | 6 ఒకట్లు | 100 + 6 | |
| 1 వంద | | 7 ఒకట్లు | | 107 |
| 1 వంద | | 8 ఒకట్లు | | |
| 1 వంద | | 9 ఒకట్లు | | |
| 1 వంద | 1 పది | | 100 + 10 | 110 |

© SCERT not to be republished

2. బొమ్మలను చూడండి. ఖాళీలను పూరించండి.


100


10


| | | | |
|---|---|---|---|
|  100 |  10 | 100 + 10 | 110 |
|  100 |  20 | 100 + 20 | 120 |
|  100 |  30 | 100 + 30 | |
| 100 | 40 | | 140 |
| 100 | | 100 + 50 | |
| | 60 | 100 + 60 | |
| | | | 170 |
| | | | 180 |
|  100 |  90 | | |
|  100 |  100 | 100 + 100 | 200 |

© SCERT not to be republished


ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం వారిచే ఉచిత పంపిణీ


3. "వంద"లను లెక్కించండి.

ఉదాహరణ:




100 + 100 + 100 = 300

(అ)



=

(ఆ)




=


© SCERT not to be republished

4. వందలు, పదులు, ఒకట్లు లెక్కించండి. సరైన సంఖ్యలను ఖాళీగళ్లలో రాయండి.

ఉదాహరణ:




(అ)




| 100 | 10 | 1 | సంఖ్య |
|---|---|---|---|
| 1 | 2 | 5 | = 125 |

| 100 | 10 | 1 | సంఖ్య |
|---|---|---|---|
| | | | |

(ఆ)




(ఇ)




| 100 | 10 | 1 | సంఖ్య |
|---|---|---|---|
| | | | |

| 100 | 10 | 1 | సంఖ్య |
|---|---|---|---|
| | | | |

(ఈ)



(ఉ)



| 100 | 10 | 1 | సంఖ్య |
|---|---|---|---|
| | | | |

| 100 | 10 | 1 | సంఖ్య |
|---|---|---|---|
| | | | |

© SCERT not to be republished

5. 1-అంకె, 2-అంకె, 3-అంకెల సంఖ్యలను కింది గళ్ల పట్టికలో గుర్తించండి. వాటిని కింద ఇచ్చిన పట్టికలో రాయండి.

| | | | | | |
|---|---|---|---|---|---|
| 42 | 315 | 9 | 54 | 165 | 240 |
| 26 | 8 | 143 | 7 | 289 | 20 |
| 462 | 34 | 88 | 96 | 15 | 431 |
| 3 | 73 | 102 | 4 | 66 | 1 |

42 అనేది 2 అంకెల సంఖ్య
ఇందులో 4, 2 లు అంకెలు
4 పదులు మరియు 2 ఒకట్లతో
ఈ సంఖ్య ఏర్పడింది.





| ఒక అంకె సంఖ్యలు | రెండు అంకెల సంఖ్యలు | మూడు అంకెల సంఖ్యలు |
|---|---|---|
| | | |

© SCERT not to be republished

“20 అనేది ఒక అంకె సంఖ్య”. అందులో ‘0’ ఉంది. “దానికి విలువ లేదు” అని రవి అన్నాడు.

“20 అనేది 2 మరియు 0 అనే అంకెలతో ఏర్పడింది. 0 ఒకట్ల స్థానంలో ఉంది. అంటే “ఒకట్లు” ఏమీలేవు” అని కాంత అన్నది.

రవి, కాంతలలో మీరు ఎవరితో ఏకీభవిస్తారు?

101లో “సున్న” విలువ ఎంత?

6. సరైన సంఖ్యలను ఖాళీ గళ్లలో రాయండి.

| | | | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|---|---|
| 91 | 92 | 93 | | | | 97 | | 99 | |
| 101 | 102 | | | | | | 108 | | 110 |
| | | | 114 | | | | | | 120 |
| | | 123 | | | | | | | |
| 131 | | | | | | | | | |
| | | | | | 146 | | | | |
| | | | | 155 | | | | | |
| 161 | | | | | | | | | |
| | | | | 175 | | | | | |
| | | | | | 186 | | | | |
| | | | | | | 197 | | | |
| 201 | | | | | | | | 209 | |

© SCERT not to be republished

పై పట్టికలోని సంఖ్యల ఆధారంగా కింది ప్రశ్నలకు జవాబులు అక్షరాలు, సంఖ్యలలో రాయండి.

(అ) పై పట్టికలో మొదటి సంఖ్య ఏది? ........................................................

(ఆ) 197 తర్వాత సంఖ్య ఏది? ..............................................................

(ఇ) 161 ముందు సంఖ్య ఏది? ..............................................................

(ఈ) 149 మరియు 151 కి మధ్య ఉన్న సంఖ్య ఏది? ......................................

(ఉ) పట్టికలో చివరి సంఖ్య ఏది? ..............................................................

**చూడండి. అర్థం చేసుకోండి.**

3 4 9

9 → ఒకట్ల స్థానం
9 ఒకట్లు
స్థాన విలువ = 9 × 1 = 9

4 → పదుల స్థానం
4 పదులు
స్థాన విలువ = 4 × 10 = 40

3 → వందల స్థానం
3 వందలు
స్థాన విలువ = 3 × 100 = 300




**ఈ పట్టికను చూడండి.**

| సంఖ్య | 100 | 10 | 1 | 4 స్థాన విలువ |
|---|---|---|---|---|
| 4 | | | 4 | 4 |
| 42 | | 4 | 2 | 40 |
| 425 | 4 | 2 | 5 | 400 |

© SCERT not to be republished

ఒక సంఖ్యలో ఎడమవైపుకు వెళ్లిన కొద్దీ స్థానవిలువ పెరుగును.

1. సరైన సంఖ్యలకు '◯' చుట్టండి.

| | | | | |
|---|---|---|---|---|
| ఉదా: పదుల స్థానంలో '5' ఉన్న సంఖ్య | 574 | (456) | 235 | 165 |
| (అ) ఒకట్ల స్థానంలో '6' ఉన్న సంఖ్య | 126 | 761 | 621 | 176 |
| (ఆ) వందల స్థానంలో '3' ఉన్న సంఖ్య | 27 | 361 | 399 | 939 |
| (ఇ) పదుల స్థానంలో '8' ఉన్న సంఖ్య | 828 | 108 | 811 | 880 |

2. కింది సంఖ్యలలో గీత గీయబడిన అంకె స్థాన విలువ తెలపండి.

| ఉదా: 674 : 6 × 100 = 600 |
|---|

(అ) 256 : ____________ (ఆ) 390 : ____________

(ఇ) 786 : ____________ (ఈ) 626 : ____________

(ఉ) 301 : ____________ (ఊ) 691 : ____________

3. కింది సంఖ్యలను రాయండి.

(అ) ఒకట్ల స్థానంలో 5, పదుల స్థానంలో 2, వందల స్థానంలో 7 ఉన్న సంఖ్య

(ఆ) పదుల స్థానంలో 8, ఒకట్ల స్థానంలో 0, వందల స్థానంలో 4 ఉన్న సంఖ్య

(ఇ) వందల స్థానంలో 7, పదుల స్థానంలో 1, ఒకట్ల స్థానంలో 0 ఉన్న సంఖ్య

(ఈ) ఒకట్ల స్థానంలో 7, వందల స్థానంలో 2, పదుల స్థానంలో 5 ఉన్న సంఖ్య

© SCERT not to be republished

4.  21వ పేజీలోని 6వ ప్రశ్నకు చెందిన సంఖ్యా పట్టికలోని సంఖ్యలతో "అడగండి – చెబుతా" ఆటాడుతున్నారు. మీరు కూడా ఆడండి. 

బిక్కు : పట్టికలో రెండవ వరుసలోని మొదటి సంఖ్య ఏది?

లత : 144 మరియు 146 మధ్య నున్న సంఖ్య ఏది?

బిక్కు : 177 తర్వాత సంఖ్య ఏది?

లత : 200 కు ముందు సంఖ్య ఏది?

బిక్కు : 162 కు 5 గళ్ల తర్వాత సంఖ్య ఏది?

లత : 165 కు 4 గళ్ల ముందు సంఖ్య ఏది?

బిక్కు : 155 కు పై గడిలోని సంఖ్య ఏది?

లత : 186 కు కింది గడిలోని సంఖ్య ఏది?

బిక్కు : ఏ సంఖ్య నుండి మొదలు పెడితే మూడవ గడిలో 138 ఉంటుంది

## ఎన్ని కుప్పలు – ఎన్ని ఇటుకలు?

మయూరి వాళ్ల ఇంటికి లారీలో కొన్ని ఇటుకలు తెచ్చారు. వాటిని 10 వరుసల్లో పేర్చారు.



మయూరి ఆ ఇటుకలను కుప్పల చొప్పున లెక్కించసాగింది. మొదట అడుగు భాగంలోని 2 కుప్పలలో ఇటుకలను ఒక్కోదానిలో వందగా లెక్కించి. మిగతావరుసలలో కుప్పకు 10 చొప్పున 70 ఇటుకలను లెక్కించింది. మిగిలిన 4 ఇటుకలను విడిగా లెక్కించి కింది పట్టికలో చూపింది.

| వంద ఇటుకల కుప్పలు | పది ఇటుకల కుప్పలు | మిగిలిన విడి ఇటుకలు | మొత్తం ఇటుకలు |
|---|---|---|---|
| 2 | 7 | 4 | 200 + 70 + 4 = 274 |

1. ఇటుకలను కింది పట్టికలో చూపిన విధంగా పేర్చినారు. పైన చూపిన విధంగా మొత్తం ఎన్ని ఇటుకలో లెక్కించి ఖాళీగడిలో రాయండి.

| వంద ఇటుకల కుప్పలు | పది ఇటుకల కుప్పలు | మిగిలిన విడి ఇటుకలు | మొత్తం ఇటుకలు |
|---|---|---|---|
| 5 | 8 | 9 | |
| 6 | 0 | 2 | |
| 7 | 5 | 0 | |

2. కింది పట్టికలో మొత్తం ఇటుకల సంఖ్య ఇవ్వబడినవి. వీటిని ఉదాహరణలో చూపిన విధంగా వందలు, పదులు, విడి ఇటుకల కుప్పలుగా రాయండి.

| మొత్తం ఇటుకల సంఖ్య | వంద ఇటుకల కుప్పలు | పది ఇటుకల కుప్పలు | విడి ఇటుకలు |
|---|---|---|---|
| 185 | 1 | 8 | 5 |
| 625 | | | |
| 378 | | | |
| 209 | | | |
| 430 | | | |

తిమ్మాపూర్ బడిలో నలుగురు విద్యార్థులు 237ను కింది విధంగా నల్లబల్లపై రాసారు.

వేణు → 2 వందలు + 3 పదులు + 7 ఒకట్లు

సోని → 200 + 37

సంగీత → 200 + 30 + 7

రజియ → 100 + 100 + 30 + 7

అందరూ రాసినవి సరిగా ఉన్నాయా?

**కింది ఉదాహరణను చూడండి.**



ఉదాహరణ: 237 = 2 వందలు + 3 పదులు + 7 ఒకట్లు

= 2 × 100 + 3 × 10 + 7 × 1

= 200 + 30 + 7

దీనిని 237 యొక్క "విస్తరణ రూపం" అంటారు.

198ని కూడా పైన చూపిన విధంగా వివిధ రకాలుగా రాయగలరా?

© SCERT not to be republished

3. ఖాళీ గళ్లలో స్థానానికి చెందిన సరైన అంకెను రాయండి.

| | | | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|---|---|
| ఉదా : | 927 = | 9 | వందలు | + | 2 | పదులు | + | 7 | ఒకట్లు |
| (అ) | 769 = | | వందలు | + | | పదులు | + | | ఒకట్లు |
| (ఆ) | 126 = | | వందలు | + | | పదులు | + | | ఒకట్లు |
| (ఇ) | 407 = | | వందలు | + | | పదులు | + | | ఒకట్లు |
| (ఈ) | 679 = | | వందలు | + | | పదులు | + | | ఒకట్లు |
| (ఉ) | 223 = | | వందలు | + | | పదులు | + | | ఒకట్లు |

4. ఈ కింది సంఖ్యలకు విస్తరణ రూపాలను రాయండి.

| | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|
| ఉదా: | 126 | = | 100 | + | 20 | + | 6 |
| (అ) | 325 | = | ______ | + | ______ | + | ______ |
| (ఆ) | 446 | = | ______ | + | ______ | + | ______ |
| (ఇ) | 609 | = | ______ | + | ______ | + | ______ |
| (ఈ) | 518 | = | ______ | + | ______ | + | ______ |
| (ఉ) | 720 | = | ______ | + | ______ | + | ______ |


5. కింద ఉదాహరణలో చూపిన విధంగా సరైన సంఖ్యను '◯'తో చుట్టండి.

| | | | | |
|---|---|---|---|---|
| ఉదా: | 200 + 0 + 4 | 24 | 42 | (204) |
| (అ) | 400 + 20 + 3 | 324 | 423 | 420 |
| (ఆ) | 500 + 60 | 506 | 650 | 560 |
| (ఇ) | 800 + 80 + 8 | 850 | 888 | 880 |
| (ఈ) | 700 + 5 | 705 | 750 | 570 |
| (ఉ) | 40 + 0 | 440 | 44 | 40 |

© SCERT not to be republished

**ఏది పెద్దది, ఏది చిన్నది?**

మయూరి కింది విధంగా ఇటుకలను పేర్చింది. వీటిలో ఏది చిన్నదో, ఏది పెద్దదో తెలపండి.




5 ఇటుకలు 7 ఇటుకలు

5 ఇటుకలు, 7 ఇటుకల కంటే తక్కువ

అంటే 5 అనేది 7 కంటే చిన్నది

దీనిని 5 < 7 గా చూపవచ్చు



7 ఇటుకలు 5 ఇటుకలు

7 ఇటుకలు, 5 ఇటుకల కంటే ఎక్కువ

అంటే 7 అనేది 5 కంటే పెద్దది

దీనిని 7 > 5 గా చూపవచ్చు



2 ఇటుకలు 2 ఇటుకలు



ఇచట ఇటుకల సంఖ్య సమానం

అంటే 2 అనేది 2 కు సమానం

దీనిని 2 = 2 గా చూపవచ్చు

5 మరియు 7లచే ఏర్పడే రెండంకెల సంఖ్యలు రెండింటిని రాయమని మయూరి తన స్నేహితురాలికి చెప్పింది. అలాగే వీటిలో ఏది చిన్నదో, ఏది పెద్దదో చెప్పమంది. వీటిని రాయడంలో మయూరి స్నేహితురాలికి సహాయం చేయండి?

5 మరియు 7లచే ఏర్పడే సంఖ్యలు 57 మరియు 75

57 = ☐ పదులు మరియు ☐ ఒకట్లు

75 = ☐ పదులు మరియు ☐ ఒకట్లు

సరైన గుర్తును ఉంచండి 57 ☐ 75

© SCERT not to be republished

## ఇవి చేయండి

1. కింద ఉన్న గళ్లలో సరైన గుర్తు >, <, = లను రాయండి.

ఉదా: 35 < 53 | 53 = 53 | 53 > 35

(అ) 86 [ ] 68

(ఆ) 27 [ ] 72

(ఇ) 68 [ ] 68

(ఈ) 89 [ ] 75




2. 2, 6, 7 లచే ఏర్పడు మూడంకెల సంఖ్యలు 267, 276, 627, 672, 726, 762. వీటిలో ఎన్ని వందలు, పదులు, ఒకట్లు ఉన్నాయో రాయండి.

(అ) 267 = [ ] వందలు + [ ] పదులు + [ ] ఒకట్లు

(ఆ) 276 = [ ] వందలు + [ ] పదులు + [ ] ఒకట్లు

(ఇ) 627 = [ ] వందలు + [ ] పదులు + [ ] ఒకట్లు

(ఈ) 672 = [ ] వందలు + [ ] పదులు + [ ] ఒకట్లు

(ఉ) 726 = [ ] వందలు + [ ] పదులు + [ ] ఒకట్లు

(ఊ) 762 = [ ] వందలు + [ ] పదులు + [ ] ఒకట్లు

3. కింది వాటిలో ఏది చిన్నదో, ఏది పెద్దదో రాయండి.

(అ) 267 మరియు 276 లలో ఏది చిన్నది [ ]

(ఆ) 627 మరియు 672 లలో ఏది పెద్దది [ ]

(ఇ) 726 మరియు 762 లలో ఏది చిన్నది [ ]

(ఈ) 267 మరియు 627 లలో ఏది పెద్దది [ ]

(ఉ) 762 మరియు 672 లలో ఏది చిన్నది [ ]

© SCERT not to be republished

4. కింది గళ్లలో >, <, = గుర్తులను సరైన చోట రాయండి.

ఉదా: 189 < 678 | 205 = 205 | 126 > 75

| | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|
| (అ) | 275 | ☐ | 725 | (ఆ) | 853 | ☐ | 624 |
| (ఇ) | 47 | ☐ | 374 | (ఈ) | 605 | ☐ | 506 |
| (ఉ) | 137 | ☐ | 73 | (ఊ) | 199 | ☐ | 199 |

5. కింద ఉదాహరణలో చూపిన విధంగా అతి పెద్ద సంఖ్యను '◯'తో చుట్టండి.

| | | | |
|---|---|---|---|
| ఉదా: | 57 | 67 | (97) |
| (అ) | 35 | 43 | 102 |
| (ఆ) | 404 | 444 | 440 |
| (ఇ) | 820 | 822 | 828 |
| (ఈ) | 42 | 24 | 41 |
| (ఉ) | 147 | 141 | 174 |



© SCERT not to be republished

6. కింది సంఖ్యలను ఆరోహణ క్రమంలో రాయండి.

ఉదా: 64, 35, 79, 84 ఆరోహణ క్రమం : 35, 64, 79, 84

(అ) 84, 79, 85, 105

(ఆ) 106, 110, 155, 143

(ఇ) 89, 178, 254, 675

> చిన్న సంఖ్య నుండి పెద్ద సంఖ్య వరకు వరుసగా సంఖ్యలను అమర్చడాన్ని "ఆరోహణక్రమం" అంటారు

7. ఈ కింది సంఖ్యలను అవరోహణ క్రమంలో రాయండి.

ఉదా: 48, 57, 95, 34 అవరోహణ క్రమం : 95, 57, 48, 34

(అ) 77, 156, 198, 256

(ఆ) 184, 295, 154, 695

(ఇ) 259, 654, 794, 385

> పెద్ద సంఖ్య నుండి చిన్న సంఖ్య వరకు వరుసగా సంఖ్యలను అమర్చడాన్ని "అవరోహణక్రమం" అంటారు

8. కింది కొన్ని సంఖ్యలు ఇవ్వబడినాయి. అవి ఏ సంఖ్యల మధ్య ఉన్నాయో గుర్తించి ‘◯’ చుట్టండి.

| | | | | |
|---|---|---|---|---|
| ఉదా: 885 | : | 800 - 850 | 850 - 900 (circled) | 750 - 800 |
| 98 | : | 80 - 90 | 90 - 100 | 100 - 110 |
| 632 | : | 600 - 650 | 650 - 700 | 700 - 750 |
| 304 | : | 250 - 300 | 300 - 350 | 350 - 400 |
| 287 | : | 200 - 250 | 250 - 300 | 300 - 350 |
| 945 | : | 800 - 900 | 900 - 999 | 400 - 500 |

9. కింది వాటిని చేయండి.

(అ) 4, 6, 9 లచే ఏర్పడే అన్ని మూడంకెల సంఖ్యలను రాయండి.

(ఆ) ఒకట్ల స్థానంలో 5 ఉండే సంఖ్యలను 50 నుండి 150 మధ్యనున్న వాటిని రాయండి.

(ఇ) 800 మరియు 900 మధ్య ఉండి, పదుల స్థానంలో 6 ఉన్న సంఖ్యలన్నింటిని రాయండి.



10. కింద ఇవ్వబడిన అంకెలతో ఏర్పడే మూడంకెల సంఖ్యలలో అతి పెద్ద, అతి చిన్న సంఖ్యలను రాయండి.

| | | అతి పెద్ద సంఖ్య | అతి చిన్న సంఖ్య |
|---|---|---|---|
| (అ) | 9, 3, 2 | ________ | ________ |
| (ఆ) | 1, 4, 2 | ________ | ________ |
| (ఇ) | 2, 3, 9 | ________ | ________ |
| (ఈ) | 5, 6, 1 | ________ | ________ |
| (ఉ) | 1, 0, 8 | ________ | ________ |

© SCERT not to be republished

11. సరైన సంఖ్యలను ఖాళీలలో రాయండి.

(అ) 127, 128, 129, ______, ______

(ఆ) 497, 498, 499 ______, ______

(ఇ) 699, ______, ______, 702, 703

(ఈ) 99, ______, ______, ______, 103

(ఉ) 997, 996, 995, ______, ______

12. కింది సంఖ్యలను ఉదాహరణలో చూపిన విధంగా రాయండి.

ఉదా : నాలుగు వందల ఇరవై ఐదు : 425

(అ) తొమ్మిది వందల ఏడు : ______

(ఆ) ఎనిమిది వందల నలభై రెండు : ______

(ఇ) ఆరు వందల ముప్పై : ______

(ఈ) రెండు వందల తొంభై నాలుగు : ______

(ఉ) ఐదు వందల యాభై ఐదు : ______



13. కింది సంఖ్యలను అక్షరాలలో రాయండి.

ఉదా : 549 : ఐదు వందల నలభై తొమ్మిది

(అ) 604 : ______________________

(ఆ) 858 : ______________________

(ఇ) 985 : ______________________

(ఈ) 684 : ______________________

(ఉ) 450 : ______________________

© SCERT not to be republished